అవిష్ణుమస్తు

— శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ

జన్మతః రావుబహద్దూర్ కావలసిన వ్యక్తి కర్మదా రాజకీయ నాయకుడయ్యాడు. తన చుట్టూ ప్రపంచమంతా ధనం అనే యిరుసుచుట్టూ దాస్యం, దరిద్రం, గంతలుగా కట్టుకుని గానుగ ఎద్దులా తిరుగుతోందనీ; తాను అందరికంటే ముందుగా మేలుకొన్నవనీ, కనుక తానే అందరినీ మేల్కొల్పాలనీ, అనుకున్నాడు. దేశం సర్వజన సంక్షేమ వరకూ తాను భిక్షకుడుగానే వుండాలని తీర్మానించాడు. ధనాన్ని ద్వేషించడం తపనగానూ, జనాన్ని మోసించడం జపంగానూ పెట్టుకున్నాడు.

"మేలుకొండోయ్, మేలు కోండోయ్ మేలుకొని యీ దేశ మేలుకొండోయ్" అంటూ మేలుకొలుపులు పాడుతూ దేశం మీదికి బయలు దేరాడు.

ఆ పాటలకి అందరిలో కొందరు మేలుకున్నారు, అందులో కొందరు మేలుకునే కలలు గన్నారు. కొందరు 'దేశాన్ని ఏలుచునే సమయం వచ్చేసరికి మేలుకోవచ్చు' లెమ్మని ముసుగుతన్ని మళ్ళీ నిద్రకి పడ్డారు.

నీళ్ళుకాక మిగిలిపోయిన కొందరున్నారు. వగల్లా లాభాల గూబలు పిండుతూ, రాత్రంతా లాబాలు పిండడానికి లా పాయింట్లు ఆలోచిస్తూ, తెల్లవారుఝామున ఓరనుకు తీసేవాళ్ళు. వాళ్ళంతా యీ మేలుకొల్పులకు తమ నిద్రాభంగ మయిందని నాయకుడిమీద న్యూసెన్సు కేసులు పెట్టారు. పాడే నాయకుణ్ణీ, వెంటపడే అనుచరుల్ని జైళ్ళల్లో పెట్టించారు.

యీ అల్లరికి యింకొంతమంది మేల్కొన్నారు. "అన్యాయం, అన్యాయం" అంటూ రైతులు, కూలీలు, యింకా అనేకానేకప్రజా జీవులు, ఉత్సాహవంతులు, ఉద్రేకపరులు, అంతరాయమన్నీ అనుసరించారు. అయితే వీళ్ళంతా వెనగ్గా మేలుకున్న వాళ్ళు గనుకా, వెనకబడితే వెనకే నోయ్ అన్నారు కనుకా నాయకుడికి వెనకనే వుండిపోయారు. దాంతో నాయకుడు నాయకాగ్రగణ్యుడయ్యాడు.

పోతే - నాయకుడిది, స్వతహా రావు బహదూర్ కావలసిన జన్మగనుక, అప్పుడప్పుడూ, అవర్గవాంఛలమీదికి మొగ్గుతుండేది. అప్పుడల్లా నాయకుడు, తన ఆత్మని బయటికిలాగి బల్లమీద పండబెట్టి, విమర్శ అనే చురకత్తితో చీల్చి, చెండాడి, ఎండగట్టి దోలుకట్టి 'ఛమ ఛమా' మోగించేవాడు.

నాయకుడి మేల్కొలుపు పాటలకంటే, వాటి అర్థాలూ అంతరార్థాలకంటే, నాయకుడి యీ అవరణే జనాన్ని బహుగా ఆకర్షించింది. నాయకుడి నాయకత్వం, అనుచరత్వం జనంలో దినం దినం, క్షణం క్షణం పెరిగిపోతోంది.

జనం-నాయకుడి పేరు వినిపిస్తే జెజెలు కొడుతున్నారు. కనిపిస్తే పూలదండలు వేస్తున్నారు. అడిగితే డబ్బిస్తున్నారు. అడగకుండా ఓట్లిస్తున్నారు. అవసరమొస్తే కొండల్లా అండగా నిలబడుతున్నారు.

అయినా రైతులు నాగలి దున్నుతూనే వున్నారు, కూలీలు కాయకష్టం చేస్తూనే వున్నారు. యింకా ఎవరెవరి కర్మలు వారు వారు చేస్తూనే వున్నారు. అయితే "వాకిటి మా వంతు, మా బాగుగోల్నిగూర్చి ఆలోచించడం తమవంతు" అనివాళ్ళ సర్వస్వం నాయకుడికే అప్పగించారు.

సామాన్యంకి ఆలోచించేందుకు తీరదు గనుకా, ఆలోచించే మాన్యత వాళ్ళకి అందుబాటులో లేదు గనుకా, అందరి బదులూ నాయకుడే ఆలోచిస్తున్నాడు.

యిలాయిలా నాయకుడి పరువూ, ఒరువూ ప్రతిష్ఠా ప్రభ్యాతీ పెరిగి పోయాయి. అలా అలా ప్రభుత్వ ప్రాంగణాల్లోకికూడా, ప్రాకిపొయ్యాయి. అదంతా వెల్లువలా తమని ముంచెత్తకుండా ప్రభువులు, తమ ప్రాంగణంలోనే ఓగుడి కట్టించారు. అదిమాచిన జనం తమ నాయకుడి పాగా కోటలోనే పడ్డందుకు "జై" మన్నారు. ఏకకంఠంతో.

ఈ పెరిగిన ఏకత్వానికీ, తన ఏకైకత్వానికీ నాయకుడు ఉబ్బిపోయాడు విజయదయ్యాడు.

దాంతో నాయకుడి పొట్ట పెరిగింది. ముక్కు పెరిగి తొండంలా ముందుకొచ్చి ఏ. ముక్కుక్రింద కొమ్ము మొలుచుకొచ్చింది. నాయకుడు వినాయకుడయ్యాడు.

ఎదుటగా చూచి - "ఇదేమిటా ?" అని విస్తుపోయారు జనం. గుసగుసలు పొయ్యారు జనం. ఈ గుసగుసలకు - [illegible] అనుచరులు. గుసగుసలాడారు భక్తులు, పాపం నుచరులు ఎప్పుడూ వెనగ్గావుండే వాళ్ళే గనుక వెనగ్గానే చూచారు, చూచి తామూ ఆశ్చర్య పొయ్యారు. అయితే జనంలాగా "అదేమి ఛీ అని అనలేదు.

నాయకుడు కదిలిస్తే కన్నుమనేట్టున్నాడు. కదిలించకుండానే బుస్సు మంటున్నాడు.

అనుచరులంతా అల్లకల్లోలమై పోతున్నారు. అంతా కలిసి వినాయకుడి వెనకనే వుండే ఉపనాయకుడిపంక దీనంగా చూచారు.

అందరి ఉసురీ అతనే పోసుకుని, అందరి ధైర్యమూ అతనే తీసుకుని వినాయకుడి ముందు నిలబడ్డాడు ఉపనాయకుడు.

"మీరు...మీరు..." అని నీళ్ళు నమిలాడు ఉపనాయకుడు.

"నేను నేనుకాదు. ఉద్యమం" నిప్పులు కక్కాడు వినాయకుడు.

"మీరు వాచిపొయ్యారు" చెప్పాడు- ఉ. నాయకుడు.

"నాది వాపుకాదు బలుపు, నేనంటే ఉద్యమం. ఉద్యమం బలిసింది.

"యింతింతై బ్రహ్మాండ మంతగా యింకా బలుస్తుంది." అన్నాడు వినాయకుడు.

భక్తిప్రభావం భారంగా వున్నవాళ్ళంతా "నిజంనిజం" అన్నారు.

మిగిలినవాళ్ళు "నిజంకాదు హుజం. కీర్తి ప్రతిష్ఠలతో వాచిపోయిన అజం" అన్నారు.

వినాయకుడు ప్రకటించాడు." ఈ కీర్తి ఏ పాటిది ? నేనింకా ప్రపంచ నాయకత్వాన్నే భరించగలను. ప్రపంచ కీర్తినే హరించుకోగలను. కావాలంటే చూడండి. రాష్ట్రాలూ దేశాలూ, హద్దులు దాటిపోయి కీర్తి తెచ్చిపెట్టండి" అన్నాడు.

భక్తులంతా ఎక్కడెక్కడి నుంచో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చి పెడుతున్నారు. వినాయకుడు తింటున్నాడు. అయితే కక్కుతున్నాడు.

"కక్కటం అజీర్ణ లక్షణం" అన్నారు అనుచరులు.

"ఆత్మని పట్టితెచ్చి విమర్శనా చురకత్తిని రుళిపించాలి" అన్నారు అనుచరులు.

వినాయకుడు మొఖం చిట్లించాడు. గిజగిజలాడాడు. మూర్ఛలు పొమ్మన్నాడు.

అనుచరులు వూరుకోలేదు. విమర్శ నాయుధం నీవు చెప్పిన ప్రక్రియే నన్నారు. పట్టుబలవంతాన బల్ల తెచ్చిపెట్టారు. ఆత్మని పట్టుకు బయటికి లాగాలని బహుప్రయత్నం చేశారు. కంచు కాగడాలువేసి గాలించారు. ఏదీ ఎక్కడా కనిపించలేదు. కీర్తి. పొగడ్తలతో ఉబ్బిపోయిన నరనరాల మధ్యఎక్కడ నలిగి పడివుందో, అత్మతాలూకు మూలుగులు కూడా వినిపించలేదు.

నాయకుడుగా వుండగా 'విమర్శన' చురకత్తితో తనంతతానే తన ఆత్మని చించి చెండాడిన వినాయకుడు యిప్పుడా కత్తిని చూడ్డమే ఎగిరిపడ్డాడు. "వీళ్ళు నన్ను మంచు తున్నారు. నన్ను చంపితే చచ్చేది నేనుకాదు, ఉద్యమం, ఉద్యమం చచ్చిపోతుంది." అని పెద్దగా కేకలు పెట్టాడు.

భక్తులంతా పరుగెట్టుకొచ్చారు. వినాయకుణ్ణి బుజాల కెత్తుకున్నారు. ఉద్యమాన్ని రక్షించుచున్న ఉత్సాహంలో పూరూరా పూరేగిస్తున్నారు. "జెజెలు," పొగడ్తలూ, పడుపులూ, ఉంద్రాళ్ళు తెచ్చి పెట్టున్నారు.

వినాయకుడు వాటిని ఆరగిస్తూ జనాన్ని యింకా మేలుకోమనికూడాలాగాలుతీస్తున్నాడు. "మేలుకుని యీ రాజ్యమేలుకోండోయ్" అని పిలుస్తున్నాడు.

అయితే-జనం మేలుకునే వున్నారు.

"ఉన్న దేవుళ్లూ, ఆ దేవుళ్ళ పేరుతో జరిగే అన్యాయాలూ చాలవన్నట్టు యీయనా కూడా దేవుడై పోయెనే" అని విచారిస్తున్నారు జనం.

"వినాయకా. విష్ణు రాజాయ: అవిష్ణుమస్తు" అంటూ నాయకుడికి అల్లంత దూరాన్నే వుండి నమస్కారాలు పెట్టున్నారు జనం.

సవ ఉగాది

— 'సత్యం'

చీకటి ముసిరిన బ్రతుకుల
వెలుగు రేక లుదయించగ
నిరాశావృతుల హృదిలో
నవ్యాశలు మొలకెత్తగ—
బీటలు వారిన గుండెల
తొలకరి జల్లులు కురియగ
కొడిగట్టిన జీవితముల
క్రొత్త వెలుగు ప్రసరించగ—
గత మందలి వెతలు తొలగి
భవితవ్యము వెలుగొందగ
తీయతేనె వాకలు ప్రవి
నుంచి నింగి వరకెగయగ—
అడుగడుగున శాంతిదివ్వె
బంగరు కాంతులు నిండగ
ప్రతి ఎదలో దాచుకొన్న
కలలు నిజములై పండగ—
వచ్చెనిదిగో నవఉగాది
మన ఆశల తొలి పునాది!
కాలచక్ర గమనంలో
కలుగు మార్పుకిదే నాంది!
ఈనూతన వత్సరాన
మానవాళి హసియించును!
సుఖశాంతుల సౌరభాలు
ప్రతివీట గుబాళించును!

కథానిక

★ వెల ★

శ్రీ ఎ. ఈశ్వరరావు

ఊరంతా మూటముణిగి ప్రకృతి పాల సముద్రంలో మునిగి తేలుతున్న వేళ. ఒక మేడమీది మూడవఅంతస్తులోని గదితలుపులు తెరచుకున్నాయి. ట్యూబులైటు తెల్లదనంలో నాల్గు కళ్ళూ కలుసుకున్నాయి. ఇద్దరు వ్యక్తులు నిలబడ్డారు.

ఒక దుమారం చెలరేగుతున్నది.

"ఆనందబాబూ! ఈ క్షణాలు చాల విలువైనవి. ఈవాల్స్‌లో వీగిపోతే నష్టపోతావు. ఆలోచించుకో!"

"స్పష్టంగా చెప్పు సునందా! నీకు కావలసిందేమిటి?"

"జీవితం. మెత్తని పూల రేకులపై కాలగమనం తెలీకుండా కదలి పోగల్గిన జీవితం ఆనంద బాబూ! నాలో అందమైన కల్పనలున్నాయి. సముద్రపుటొడ్డు. చక్కని భవనం చెయించేస్తే ఆరుపోయే పాల తాపు. శీతోష్ణాలకూ, వెలుగు నీడలకూ సృష్టి ధర్మాలకూ లొంగని ఏర్పాట్లు. చెంపలు కందని చల్లదనం అరికాలికి మట్టి అంటని మెత్తని తివాచీలూ. వీటి మధ్యన నీవూ."

"నేను కూడానా ?"

"నీవు కావాలని ఉంది గాబట్టే ఇంత శ్రమ."

"నేను లేక పోతే ?"

"చచ్చిపోను. కాని ఎందుకు ? ఆ కల్పనలో నీ వుండలేవా? ఉండవచ్చుకోలేదా ? నీ తెలివితేటలు వంకరదారి పడుతున్నవి మేడమీద ? జీవితాన్ని అనుభవించడానికి బ్రతకలేదా ? నీరసమైన సిద్ధాంతాల్లో ఉన్నదేమి అందులో లేదా ? చెప్పు ? చెప్పు !!"

"అందంగా ఆనందంగా బ్రతుకుదామని అందరికీ ఉంటుంది. సునందా ! నీ కల్పనలు మధురమైనవే. వాటి పూవులు గట్టిగా ఉంటే నాకభ్యంతరం లేదు. కాని ఏ రెండవ ప్రాణి కన్నీటి తడీ తగలకుండా చూడు"

"ప్రపంచాన్ని ఉద్ధరించే భారం నీమీద ఉందా ?"

"అది నజీవులుగా, శక్తివంతులుగా ఉన్న వాళ్ళందరిమీదా వుంది. దానిలో నా వంతు నాది. అత్యల్పమే కావచ్చు. కాని అది లోపిస్తే ఏర్పడే వెలితి ఉండనే ఉంటుంది."

"అంతేగాని జీవితం నీసుండి ఏమి కోరుతున్నదో గమనించవన్నమాట !"

"ఏమి కోరుతుంది ?"

"డబ్బు. అది లేకపోతే కాలం కదలదు ఆనందబాబూ! శ్వాసకూడ ఆడదు. ఎన్నో జీవితాలను ఒత్తిడి చేస్తున్న ఈ నిజాన్ని చూడలేవా ?"

"నిజమే సునందా! కాని సంపాదించడానికి డబ్బు అక్షాతపదార్థమేంకాదు. ప్రజల శ్రమను ఆ రూపంలో కొలుస్తున్నాం. చేయవలసిందల్లా ఒకటి. మానవశక్తి సృష్టిస్తున్న సంపద అస్తవ్యస్తంగా పడివుంది. దానిని అందరూ సరియైన పద్ధతిలో అనుభవించడం లేదు..."

"మానవుడూ శక్తి! ఈ రెండూ ఈనాడు మార్కెట్టు వస్తువులు. ఆనంద బాబూ! ఒక కాగితం వందమందిచేత వందలకొంది గంటలు తన ఇష్టమైన పని చేయిస్తుంది. నేను అడుగుతున్నది ఒకటి. డబ్బు అనే భావానికి నీ గుండెల్లో స్థానం ఉందా ?"

"నేను మొదటే చెప్పాను."

"అట్లాకాదు. డబ్బును ఇదుగో ఈకాగితాలలా, ఈబిళ్ళలా, ఈబంగారంలా ఈఅందం చూచే కన్నుందా ?" "నాకు వీటన్నిటిలోనూ మనిషిలోని చైతన్య శక్తే కన్పిస్తుంది. అక్షరాల తపసు బెబుతున్నట్లు చూచే దీ, నాణాల మ్రోతలో కన్పించేదీ. ఈ కాగితాల

(మిగతా 6 వ పేజీలో)

ఏజెంట్లు కావలెను

ప్రసిద్ధి చెందిన మా భవానీ దుప్పట్లు, వెలువని రంగులు గల బెడ్‌షీట్లు మరియు మంచము. పడక కుర్చీలకు రెడీమేడ్ పట్టాలకు ఆర్డర్లు సంపాదించుటకు మంచి కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. వ్రాయండి.

MEHRU TEXTILES.
Bhavani (South India)

ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో నేజరపాలి

ఉగాది శుభాకాంక్షలు





ఆచరణలో సోషలిజం

			రు.
1. మధ్య ఆసియాలో సోషలిజం	—తాష్లియెవ్		1-00
2. సోషలిజం, వర్తమానం, భవిష్యత్తు			0-15
3. హిస్పార్ లోయ	—పావెల్ లుక్నతీస్కీ	74	0-30
4. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్కుల సమాఖ్య రాజ్యాంగచట్టం		108	1-25
5. సోవియట్ యూనియన్‌లో అంటు వ్యాధులను అదుపులోనికి తెచ్చుట	—విక్టానోవ్	110	0-45

పోస్టేజి అదనం — ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు, హైద్రాబాద్

ADMARK



తెలుగులో ఉత్తమ నవలలు

బాల్యం, యౌవనం, కౌమార్యం	—టాల్‌స్టాయ్	542	6-00
అన్నా కెరినీనా	"	424	5-00
నేరము - శిక్ష	—దోస్తోవస్కీ	550	6-00
పేదల బ్రతుకులు	"		3-00
మృతజీవులు	—గొగోల్	486	6-00
అపరిచిత	—గలీనా కొలియెవా	166	2-25
కారలు తీరిన యోధుడు	—యస్ ఓస్ట్రోవస్కీ	728	8-00
ఆదర్శ జీవులు	—కొస్తాయేవా	800	9-00
పునరాగమనం	—బి. పోలెవాయ్		1-75
నీళ్లదున్నేరు	—షోలీఖోవ్	500	6-00
జీవన సమరం	—బి. పోలెవాయ్		4-50
గొడ్లకాపరి కథ	—యస్. తొకా	258	0-62
మిత్రుని హృదయం	—ఇ. కజకేవిచ్	272	1-50
గొప్పవారి గోత్రాలు	—షెక్రిన్		3-50
అరుణ రేఖలు	—మూరీకైవిచ్	216	2-25
బెల్కిన్ కథలు	—పుష్కిన్	190	2-00
పారిస్ పతనం	—ఇ. ఎహ్రెన్‌బర్గ్	841	10-00

పోస్టేజి అదనం : ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు, హైద్రాబాద్

ADMARK

ఉగాది పచ్చడి

—రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు

నవవర్షసుందరి

ఒరియా మూలం: కుమారి తులసీదాస్ | తెలుగు అనువాదం శ్రీ శ్రీ

వర్షధారను నేను వడివడిగ వచ్చాను
పరువంపు పైరులకు పచ్చదన మలరించి
స్రోతస్వినీ దాల చేతమ్ము విరియించి
వడివడిగ జడిజడిగ వచ్చాను నేను.

క్షితిమీద అందాల జెండాల నెగిరించి
రసగంధ రూపాలు ప్రకృతిలో నెగడించి
జీవనానంద సంజీవనీ దేనినై
వేదనా బంధాల విదలించి వచ్చాను.

బాధల, నిరాశల, విభేదాల తెమలించి
పచ్చికల బయలు పయి ముచ్చటగ విహరించి
తుహిన బిందువులతో దోబూచి పచరించి
అరుణకిరణాధ్వముల హాయిగా పయనించి
వచ్చాను వచ్చాను వర్షధారను నేను.

విశ్వచైతన్య దీపికలు వెలిగించాను
ఆత్మలోతులలో అనంత రతి నించాను
సాధనాశిఖరాల శాంతి కురిపించాను
అభయమని ఈయవని నాశీర్వదించాను.

కామధేనువు వోలె కదలి నే వచ్చాను
శూన్యహృత్కాత్మలకు స్తన్యసుధలిచ్చాను
విరహవిధురాత్మలకు వేణువై, వీణనై
మదన కావ్యమరంద మధురిమలు తెచ్చాను.

హృదయాంతరాలలో పొంగుపరిమళమట్లు
అసమశరు రసనలో మన్మథక్రతువు నించి
స్వర్గాముఖమ్ములో ప్రణయాప్తులు హరించి
ఫేన సంకేతాలలో నవ్యస్వజనతో
వడివడిగ వచ్చాను వర్షధారను నేను.

నవ్యవర్షను నేను శ్రావ్యగుంజనలతో
విశ్వతోముఖ సుఖవిర్భూతి తెచ్చాను
సుమమంజరుల దేహములమీద ఆకర్షణీయ చందనచర్చ చేయంగ వచ్చాను
బాలామణుల మానసాలలో అవ్యక్త
కాంక్షి సుధాతరంగాలు నర్తింపగా
శిలల పలకలమీద శేఫాలికా సితా
చ్ఛాదనము కల్పించి చల్లగా వచ్చాను

నవర్ష సుందరిని దివితేలి భువి నేలి
గ్రీష్మభీష్మ హలా హతోష్మహతి తొలగించి
స్వర్ణ ఘంటావినిక్వణ నానురణనతో
ధరణి మార్మోగ కెందమ్మి సింహాసనుల
మృత్తికా పుస్తకముమీద సభిషేకించి
ఋతువందనస్తోత్ర రుతులతో హైహూచ
లోత్తుంగ శృంగములపుద్ధతిని లంఘించి
వచ్చాను వచ్చాను వర్ష కాలను నేను.

(ఆకాశవాణి సౌజన్యంతో)

కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28

MGB

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక

ఉగాది శుభాకాంక్షలు

యం. జి. బ్రదర్సు వారి సర్వీసు

ఎమ్మిగనూరు H. O. (కర్నూలు జిల్లా)

ఉగాది శుభాకాంక్షలతో

అంధమైన బట్టలు

పైపులు

MODERN Presses
MODERN Presses Are
MODERN PRES
MODERN PRESSES AR
MODERN PRESSES ARE
MODERN PRESSE
MODERN Presses
MODERN Presses Are In Full
MODERN Presses Are
MODERN PRESSES ARE IN
MODERN Presses Are In
MODERN PRE

స్వతంత్ర ఎంటర్‌ప్రైజెస్

విజయవాడ-2

గ్రామ్సు: SWATANTRA • P.B. 342 • ఫోన్ నెం. 334

గ్రామ్స్ : PIONEERS ఫోను : 101 లెసిడెన్సు : 467

పయినీర్ ఆటోమొబైల్సు

ట్రంక్‌రోడ్ - గుంటూరు - 1

మైకో అండ్ బాష్ ప్రొడక్టులకు ఆథరైజ్‌డ్ స్టాకిస్టులు

డీలర్సు : పెర్కిన్స్ P6 ఫోర్డు, డాడ్జ్, బెంజ్, లేలాండ్ డెకోపోర్డు స్పేర్సు.

స్టాకిస్టులు : కనరా స్ప్రింగ్ & వీల్స్, స్టాండర్డ్ బ్యాటరీ & ఎక్సిలిగా స్పార్కు

బ్రాంచి : పాప్యులర్ ఆటోమొబైల్సు

ప్రకాశం రోడ్ — విజయవాడ-2 ఫోను : 982

తెలుగు ఉగాది నూతన ఆకర్షణ

ఐరోపా, అమెరికా, ఇండియాలోని ముఖ్యనగరాలలో సంచలనం కల్గించిన బ్రహ్మాండమైన సరికొత్త 'రాత్రి చిత్రము

ఇదివరకు మీరెన్నడు వెండితెరపై కనివినని మహోజ్వల చిత్రరాజము

నేడే చూడండి

విజయవాడ - నౌరంగ్‌లో

ORIENT BY NIGHT

(పెద్దవారికి మాత్రమే)

రోజూ 3 ఆటలు, మ. 3-30, సా : 6-30, రా : 9-30 గం. 23-3-66 తేదీ

ఉ. 9-30 గంటకు, మ. 1-30 గంటకు ప్రత్యేక ప్రదర్శనలు.

ఆదివారం 27-3-66 ఉ. 9-30 గంటకు ప్రదర్శనం.

— చిత్రా డిస్ట్రిబ్యూటర్సుద్వారా టాస్మిన్స్ రిలీజ్

ప్రదర్శకులకు ఇవే మా ఉగాది శుభాకాంక్షలు

నేడే మ్యాటినీతో గొప్ప ప్రారంభం

లక్ష్మి - వైజాగ్	కృష్ణాప్యాలెస్ - గుంటూరు
షామహల్ - ఏలూరు	వెంకటేశ్వర - నెల్లూరు
రమ్యమైన 2 వ వారం	ముచ్చటైన 3 వ వారం
విజయ - రాజమండ్రి	శ్రీ సరస్వతి - విజయవాడ

విశాఖపట్టణములో మీ పనతికి ఆధునిక సౌకర్యములు కల "హోటల్ పూర్ణా"కు దయచేయండి

కథానిక

వెల

(III వ పేజీ తరువాయి)

వాసనలో అవగత మయ్యేదీ నా కదే. ఒక ప్రాణమున్న మనిషి ఇవన్నీ చెయ్యగలడు. ఓ ప్రాణంలేనివాడి కివేవీ జీవం పొయ్య లేవు."

క్షణ కాలం నిశ్శబ్దం.

"అంటే నన్ను వదులుకోవడానికి గూడ సిద్ధమన్నమాట!" "అభిప్రాయభేధా లున్న మాత్రాన వదులుకో వలసిన పనేముంది?"

"నేను అంటే నా అభిప్రాయాలే ఆనంద బాబూ! అదే నా వ్యక్తిత్వం!"

"నూరేళ్ళ నిండు జీవితంలో ఒక దశా, ఆ దశలోని భావాలూ చాల స్వల్పమైనవి సునందా! నీ వొక పరిపూర్ణమైన వ్యక్తివి. మనుష్యులను సంపాదియకొనే వాడినేగాని పోగొట్టుకునే వాణ్ణికాదు నేను."

"చాల సంతోషం. కానీ నాకా దిక్కు మాలిన దయ అక్కరలేదు. కావలసినప్పుడు యాచిస్తాను. చాలు ఇక వెళ్ళు! దయచేసి నాకిక నీ ముఖం చూపించకు."

"అతను బయటికి వెళ్ళాడు. తలుపులు దఢాలున మూసుకున్నాయి.

ఏదో పోగొట్టుకున్న నిరాశా మరేదో పొందుతానన్న కుతూహలం, బ్రతుకులోని కొన్ని అంశాలవట్ల జుగుప్స మరికొన్నిటిపై మమకారం అన్నీ కలగా పులంగాం కలిసి ద్రవీభూతం చెందాయి. చాలాసేపటివరకు వెక్కి వెక్కి ఏడ్చింది సునంద.

ఆనందబాబు ఒక స్కూలు మాష్టరు కొడుకు. సునంద ఒక హోటలు యజమాని కూతురు. ఇద్దరికీ కాలేజీ దశలో పరిచయం, కాలేజి వదలి కొన్నాళ్ళు దేశాటనం చేసి వచ్చాడు ఆనందబాబు.

అక్షణంలో చేరువడిన వారి జీవనపథాలు విశ్వాంత రాళంలో చెరో దిశగా అల్లుకు పోయాయి.

* * *

కొంత కాలం తర్వాత - అర్ధరాత్రి కావస్తున్నది.

రెండవ అంతస్తులోని ఒక ఎయిర్ కండిషన్డు రూములో విడేశీ పానీయం గ్లాసులద్వారా నరాలకు రవాణా అవుతున్నది. రెండు గొంతులు మాట్లాడు కుంటున్నాయి.

"అతను బంగారు పిచ్చిక."

"ఊ హుం"

"ఊ హూ కాదు. మనకవసరమైన విషయం."

"చెప్పండి"

"మొన్ననే ఓడ వచ్చింది. దానిలో సగం సొత్తు అతని దగ్గరుంది."

"అయితే?"

"అతను గ్లాసులకు లొంగడు."

"మరి డబ్బుందిగా!"

"అతని కాబలం మనకంటె ఎక్కువని చెప్తున్నాను."

"మరేమిటి దారి?"

"నువు చెయ్యి జేసుకుంటే..."

"అంటే?"

"నీ మీద దృష్టి ఉంది."

"మీకు సిగ్గులేదా?"

"అది ఇప్పుడంత అవసరమా?"

"చేసుకున్న ఆడదానితో మాట్లాడుతున్నారు. మై కంలో కళ్ళు మూసుకు పోయాయా?"

"ఈ మైకం. ఈ భార్యలు క్రొత్తకాదు సునందా! జీవితంలో ఒకవస్తువు పొందాలంటే మూల్యం చెల్లించాలి. అందులోనూ ఈ బేరగాడు 'తిలిస్తే నవాడు నయాపైస నష్టపోయే ఘటం కాదు."

"ఛీ ఇంత నీచమా వ్యభిచారమా?"

"కొమ్ములు తిరిగిన మగాళ్ళు చేస్తున్నారు సునందా! ఇది మన అవసరం. వ్యాపారం లక్షల లాస్‌తో నడుస్తుంది తెలుసుగా! అయినా క్రొత్తేముందిగనుక?"

"మీరా నాకా?"

"నాకు సరేసరి, నీకు"

గుండెల అట్టడుగున వడిలపరచుకున్న అభిమానం గిలగిల కొట్టుకుంది. సునంది చివాలున లేచింది.

"నోర్ముయ్."

"ఒక్కమాట, ఆనందబాబును విడిచి పెట్టి ఏ తెలివితో ఇంత పేర రాగల్గావో అది తెలిపితో మరొక అడుగు ముందుకు వెయ్యి అంటున్నాను. అంతే."

సునంద స్తబ్దుపోయింది. ఎన్నో కారణాలు చూపించి తనమీద తేలదిన అభియోగాన్ని ప్రతిఘటించాలనుకుంది. కాని గొంతు పెగలలేదు.

"మన ఆలోచనలు మనకు బలహీనత కలించేవిగా ఉండకూడదు" అని అతను క్రిందికి వెళ్ళిపోయాడు.

సునంద పక్కమీద వాలింది. జీవితం విషసర్పంలా కన్నులముందు ఆడుతున్నది. గతంలో ఇటువంటి రాత్రే ఒక రాత్రి తను ఆనందబాబును, అతని మాటలనూ కాలదన్నింది. అతనితో సంవత్సరాన్ని పలకమీది అక్షరాలలా చేజేతులా చెరుపుకుంది. ఆరాత్రి తను త్రొక్కిన బాట ఈ కటువైన అనుభవానికి దారితీసింది. తన అహంకారం వికృత రూపం ధరించి తనముందు నిలబడింది. తనలో ఎవరో తననే గేలిచేసినట్టున్నారు. "కానీ అనుభవించు" అని తను ధనాన్ని కోరింది. అటువైపునడచింది. కాగితాల కట్టలను ఒళ్ళో పోసుకుని ఆడుకుంది. వాటిని ముద్దు పెట్టుకుంది. ప్రేమించింది. అప్పుడు బాగానే ఉంది. తనను మించిన చేలో చిక్కానని. అటబొమ్మలా ఆడవలసి వస్తుందని ఊహించలేదు తను. తను తపించిన ధనం కోపం తనీపధంగా అమ్ముడుపోవలసి వస్తుందని, దానికై యింత బరువైన మూల్యాన్ని ఈ విధంగా చెల్లించవలసి వస్తుందని తనకు తెలీదు. ఇది యింతకు ముందే జరిగింది అన్నమాట. కేవలం అవవాను. ఆ నాటి సంఘర్షణ సమయంలో యిప్పటి మనస్థితిలో ఆందోళన ఏమైనా కల్గాయా అని గతాన్ని తడిమి చూచింది. లేదు. ఆ సమయంలో తన శీలం చేతులు మారుతున్నదన్న భావనే లేదు. అది జీవితాన్ని నిర్ణయించుకునే స్వవశ రక్షణే. అంతరమించి దానిలో ఏ మార్పిన్యమూ లేదు. కాని ఏమయింది అంత మాత్రంలో. అప్పుడు పోగొట్టుకోనిది ఇప్పుడు పోతుంది. గతంలోని ఆ రాత్రి ఒక చీకటి తెరగా చూపులకెదురుగా వ్రేలాడుతున్నది. దానిమీద ఆనాడానందబాబు అన్న మాటలు చెదురు మదురుగా ప్రత్యక్ష మౌతున్నాయి.

ఈ ఆలోచనా స్రవంతి కంఠటికీ నే పథ్య రాగం లా విన్పిస్తున్నాయి నాల్గు ముక్కలు "ఒక వస్తువు పొందాలంటే మూల్యం చెల్లించాలి."

సునంద ఒక నిర్ణయానికి వచ్చింది.

* * *

తెల్లవారింది. సునంద పూర్వపు సునందే. నెల రోజులు గడిచాయి.

ఒకనాడు తెల్లవారుఝాము. దట్టమైన చీకట్లింకా విచ్చుకోలేదు. సునంద తన అతి పవిత్రభావాన్ని వెచ్చించి సంపాదించిన బరువైన లెదరు పెట్టెను తీసుకొని మేడమెట్లు దిగుతున్నది. సముద్ర వక్షం మీద అక్కడక్కడ లేలుతున్న బోటులు లైటుహౌసు వెలుగులో అడపా దడపా మెరసి మాయమౌతున్నాయి. అపె హృదయం బండబారి చేతిలోని పెట్టె రంపె బరువుగా తగులుతున్నది. స్పందన లుడిగిన మనస్సులో ఒకే భావం జలగలా కదులుతూంది-" నేను చాల పోగొట్టుకున్నాను. చాల పోగొట్టుకున్నాను."

రైల్వే స్టేషను వచ్చింది. టిక్కెట్టు తీసుకోబోయింది.

"ఎక్కడికి?" కిటికీ అవతల కంఠం అడిగింది.

ఆనందబాబు రాజమండ్రిలో ఏదో అనాథ శ్రమం నెలకొల్పుతున్నట్లు ఎత్రికలో చూచింది ఒకసారి.

"రాజమండ్రి."

రైలు చక్రాల సవ్వడిలో ఆమె గుండెల్లో ఎవరో పదే పదే అరుస్తున్నారు — "ఓ ఆనందబాబూ! వస్తున్నా నీ పతిగా గౌరవించే చైతన్య శక్తి నాలో ఇంకా మిగిలి వుంది. ఈ క్షుద్ర ప్రాణాని కింకా ఎంత విలువ కడతావో కట్టు" అని.

చీకట్లు విచ్చుకుంటున్నాయి. సముద్ర గర్భంనుండి పైకి పొడుచుకు వస్తున్నట్లుగా చెట్లూ చేమలూ, పొలాలూ, గట్లూ, కొండలూ గుడ్డలూ ఒక్కటొక్కటిగా సంధ్య వెలుగులో బయటపడుతున్నాయి.

వెలుగు రేఖలుహాచి సునంద కుంచించుకు పోయింది. సృష్టిలోని ప్రతి అణువూ తననే గ్రుచ్చి గ్రుచ్చి చూస్తున్నట్లుగా ఒళ్ళు వచి పోతున్నది.

ఆ పగల్లా ప్రయాణంచేసి చీకటి పడుతుండగా స్టేషన్లో దిగింది.

సన్నని వెన్నెలలు గోదావరి నీళ్ళపై పడుతున్నాయి. జట్కా అశ్రమం ముందు ఆగింది.

లోపలినుండి వస్తున్న ఒక వృద్ధుని సునంద అడిగింది-"ఆనందబాబుగా రున్నారా నాయనా?"

"ఏ ఆనందబాబు తల్లీ?"

"అదే ఈ అశ్రమం..."

"అయ్యో తల్లీ! ఆయన ఏనాడో పోయాడమ్మా! అదుగో సమాధి..." కళ్ళు తుడుచుకుంటు ఏమేమో చెప్తున్నాడా వృద్ధుడు.

సునంద అవేమీ వినలేదు. గబగబ ఆవ్యక్తి చూపించినవైపు పరుగెత్తింది.

తెల్లని వెన్నెల వెలుగులో సమాధి తెలగా మెరుస్తున్నది. వెనుక నది గలగలమని ప్రవహిస్తూ ఉంది.

అనభిజ్ఞతనూ, అది తన భుజాలకెత్తిన భారాన్నీ అతని పాదాలదగ్గరదించి ఊరడిల్లు దామని పరుగులు తీసుకుంటూ వచ్చిన సునందను ఆ చిన్న తెల్లనిగోడలు పలుకరించాయి.

"మనుష్యుల్ని సంపాదించుకొనే వాణ్ణే కాని..."

ఆమె పెట్టె క్రింద పెట్టింది.

"ఈ దేశంలో గీత వెలిసింది"

(V వ పేజీ తరువాయి)

సీకు తెలయదు. (వెళ్ళబోతారు)

బాబూ: (అడ్డుగా నిలచి) పద్దు, వెళ్లొద్దు నా మాట వినండి.

రాఘ: ఛీ. శకునపక్షీ ... నా అనందా న్నంతా చంపేశావ్ పో!

బాబూ! నా మాట వినండి.

రాఘ: నీ మాట వినడానికి నువ్వేమైనా దేవుడివా!

బాబూ: దేవుణ్ణికాదు. దీనుణ్ణి.

రాఘ: కోపం వస్తే నేనసలు మనిషిని కాను. తప్పుకో (గెంటబోయి తూలుతాడు).

బాబూ: ఏమైనాసరే మిమ్మల్ని వెళ్ళనివ్వను.

రాఘ: వెళ్ళనివ్వకపోతే పళ్ళు రాలుతాయి. మర్యాదగా షెబితే వినే మనిషిని కాను. వెళ్ళు! ఊ! (వెళ్ళబోతాడు. వెళ్ళకుండా బాబూజీ అడ్డుపడతారు) తప్పుకో.

బాబూ: తప్పుకోను.

రాఘ: తప్పుకోవూ!

బాబూ: ఇంటికి పదండి.

రాఘ: రాస్కెల్ (చెంపమీదకొట్టి గెంటుతాడు. బాబూజీ క్రింద పడిపోతాడు. చెంప పట్టుకొని రాఘవ మొఖంలోకి చూస్తాడు.)

బాబూ! ఈ దెబ్బ నాకు కాదుబాబూ. నీకూ! నీ కుటుంబానికి. ప్రత్యక్షంగా నాకు తగిలినది. పరోక్షంగా నీ జీవితానికే ఈదెబ్బ తగిలింది. ఈ దెబ్బకు నేనేమీ బాధపడను కాని నువ్వే బాధపడతావు. మంచికి చెబితే చెంప పెట్టు పెట్టావ్. చెడిపోయినపుడు చిండించినా లాభంలేదు.

రాఘ: ఏడిశావ్! ఏమీశ్చేయలేనివాడు ఇలాగే చెబుతాడు. ఇంకెప్పుడూ నాకు కనిపించకు.

త. రా: (వస్తాడు) రాఘవేంద్రంగారు ఏమిటది.

రాఘ: దేశ సేవకుడికి దేహశుద్ధిచేశాను. ఈ మహాఅభిమానం ఇంటిపరకు ఎవరికి తెలియని సత్యాన్ని కనిపెట్టి ప్రచారం చేస్తున్నాడు.

త. రా: ఏమిటది.

రాఘ: తాగుడు తప్పని.

"ఒక ప్రాణమున్నవాడివన్నీ సంపాదించగలడు. ఓ ప్రాణంలేని వాడికి దేవీ జీవం పొయ్యలేవు" అనే మాటలు తలపుకు వచ్చి వెన్నని కన్నీరామె కపోలాల మీదుగా జారిపోయింది.

త. రా: అదా! (పక్కున నవ్వుతాడు.)

రాఘ: (గట్టిగానవ్వుతాడు. దగ్గువస్తుంది)

త. రా: దగ్గు గట్టిగా వస్తూందే.

రాఘ: (దగ్గుకూ నిలబడలేకపోతాడు. తమ్మిరాజు పట్టుకుంటాడు.)

త. రా: చాల ఎక్కువగా వస్తోంది.

రాఘ: (నీరసంగా) పేగులు తోడేస్తేంది.

త. రా: రండి పోదాం.

రాఘ: ఏదీ తెచ్చావా!

త. రా: తెచ్చాను.

రాఘ: ఇలాకే.

త. రా! ఇస్తానురండి.

రాఘ: పద (ఇద్దరూ వెడతారు)

రామి: (రెండో వైపునుంది వస్తూంది) బాబూజీ! ఆయన యెల్లిపోయారా.

బాబూ: వెళ్ళాడు.

రామి: చూడు బాబూజీ! నేతు లెలా కందినయ్యో

బాబూ: మధ్యానికి మంచిచెడ్డాలేదు. విపేవనా శక్తిని నశింప చేస్తుంది.

రామి: ఈ తాగుడింకననించదేంటి బాబూజీ! ఆడా ఈడా అనే ఇభేదం లేకుండా అందరూ తాగెత్తున్నారు. బాబూ! మాలాబోళ్లవని మరీ అధ్వానంగా ఉందాది బాబూ కూలి డబ్బులతో తాగేసి కొంపలోకి ఏమీ లేకుండా పస్సి పిల్లలు కూడుతిన్నారో లేదో సూడక ఇంకా తాగడానికి డబ్బు నిమ్మని పెళ్ళాంను బూతులు తిట్టడం ఒొమికి లిరిగేలా బాదడం ఇదే బాబూ ఈళ్ళనేసే నిర్వాకం. ఈళ్ళకిదో గొప్పయిపోయింది.

బాబూ: పెద్దలకున్న ఈ పాడు అలవాటువల్ల పిల్లలు కూడా పాడయిపోతున్నారు. వీరవాళ్ళ భవిష్యత్తు భగ్నం కావడానికి ఈ తాగుడే కారణం. కూలీలు అనాగరికులుగా వారి పిల్లలు అసహ్యంగా వుండడానికి కారణం ఈ తాగుడే.

రామి: ఈ తాగుడు ఇంక పాడు మానిబోదేంటి బాబూ.

బాబూ: మీ బోటి ఉత్తమ ఇల్లాలుల ఉసురు దానికి తగలకపోదు. ఈ మద్య పేళాచి సమ్మాలంగా నాశనమయ్యే రోజు రాకపోదు. ఈ తాగుడు ప్రబలం కావడానికి కారణం స్వార్థపరులైన కొందరి మర్దత్తు వుంది. ముందు వారిని మార్చాలి రామీ! నువ్వెళ్ళు. ప్రెసిడెంటుగారితో మాటాడివస్తాను.

రామి: అలాగేనండి బాబూ! సపయానికివచ్చి రచ్చించారు.

(పెడుతుంది.)

(బాబూజీ వెదుకుతూండగా సూరిగాడు. చిన్నబ్బాయి దుస్తుగా తాగేసి ఒకరి నొకరు గెంటుకుంటూ తూలుతూ వస్తారు. బాబూజీని చూసి తాగినట్టు తెలియకుండా వుంచేందుకు విశ్వప్రయత్నం చేస్తుంటారు.)

బాబూ: సూరీ.

సూరి: బాబూ మీరా! నమస్కారం నెలపు. (తప్పించుకొని వెళ్ళబోతాడు.)

బాబూ: ఆగు. మళ్ళీ తాగావా!

సూరి: లేదు బాబూ (చెయ్యి నెత్తిమీద పెట్టుకొని) సత్తెమేమాలకంగా తాగలేదు.

బాబూ: తాగలేదూ నీ వాలకమే చెబుతోంది. తాగిందీలేందీ. చేసిందివాలక ప్రమాణాలు కూడా చేస్తావా! తప్పుకాదూ.

సూరి: తప్పా తప్పున్నరాండి.

బాబూ: మరెందుకు తాగావ్.

సూరి: నాకు తాగాలని లేదండి. మా రాజు ధరమపెబువు తమ్మిరాజు నిభార్చుచేపుచ్చుకోరా అని కూతోయించారు. పెద్దోరిప్పింతా వుంటే వద్దంటేబాగోదని అటాంత మింగేసి వచ్చా వళ్ళాసండి.

బాబూ: తాచిట్లం సొసైటీ ప్రెసిడెంటు తమ్మిరాజా!

సూరి: ఆరే బాబూ! ఇప్పుకి యెనకాత్రు హాంచి దమ్మున్నా మనిషి.

బాబూ: పదవుల్లో వుంటి తాగుడిని ప్రోత్సహిస్తున్నావా - ఎంత మోసం.

సూరి: సెంపు బాబూ దుత్తీ కాపాడతాను.

బాబూ? వెళ్ళండి (వెడతాడు)

చి. అ: ఏరా సూరిగా! ఆయిన్ని సూడగానే నుయికు తగ్గిపోయిందేం.

సూరి: బాబూజీ అంటే బగుమంతుడురా పన గూడెంలో ఆళ్ళోళ్ళకి.

చి. అ. ఆళ్ళోళ్ళనా అంటేంటి?

సూరి: ఆళ్ళకి నెచ్చేలా నెబుతాడు కనక.

చి అ: నిజమేస్రోయి. ఆయన నెప్పేది ఆళ్ళోళ్ళే యినాలి.

సూరి: ఒరేయ్ చిన్నబ్బాయ్ నడుచు వాలా కరుకైనది. ఉబాల్సైందెహే - నిషా ఇక్కే ఎక్కేసింది. లక్ష్మీనరసమ్మ, అమ్మే కేదంతా వట్టన్నీ.

చి. అ: నీట్లకలిపేదిగనుకే బాగా సంపాదించింది. సంపాదించాకే నర్సమ్మ ముందు లచ్చిమి చేరింది. లచ్చీనర్సమ్మ అయింది.

సూరి: తాగినోళ్ళని నిచ్చించేవాళ్ళేగాని కత్తీ షరుకమ్మేవాళ్ళని నిచ్చించేవాళ్ళు లేరు. కత్తిలేంది కాంతయిరేనేం.

చి. అ: ఒరేయ్, ఇందాక తమ్మిరాజు గారంటే తీసిపారేశావు. ఇప్పుడు తెలిసిందా ఆయన యెలాంటోడో.

సూరి: అయ్యో! గొప్పోరు, మహానుభావుడు. తెలియకన్నాను తప్పట్టుకోకు.

చి. అ: ఆయన చెప్పింది యింటావా.

సూరి: పూడిలతాను. మారాజు. సానా సానా మంచోడు. ఇయ్యాల ఆయన దరమమా అని కడుపునిండా పోశుకున్నాను. యెడవబెమ, యేలకిచ్చుకోపోతే యెత్రి లెత్తినట్టుంది.

చి. అ: రోజూ ఆయనకు కాపద్దావంటే కావల్సినంత పోయిస్తారు.

సూరి: కాపద్దమేంటి కాళ్ళదగ్గరే పడుంటా.

చి. అ: తమ్మిరాజుగారంటే యెనకాముందూ సూడనిమనిసి.

సూరి: కాదూ మా ఘరానా మనిషి. సల్లచేల తల్సుకోవాలి.

చి. అ: మరేంటను కున్నావ్. రోజూ ఓపారి అరికి కాపాడుతూ వుంటు.

సూరి: కాపాడను మరీ.

చి. అ: రా! పోదాం

సూరి: ఇంటికాడి అది ఏం కూరొండిందో! నర్సగంతి సూసేసరికి వాంతొత్తాది. దుంచి కూరొండపే అంటే ఒండదు.

చి. అ: పద పోదాం. వండిందేతినేద్దాం

సూరి; ఏదో ఒకటి తినక సత్తామా.

చి. అ: పోదాం పద.

సూరి: పద కల్లుతాగినవాడు కర్దుని కొడుకు పాలా తాగినోడు శివుని కొడుకు (రాగం తీస్తాడు.) తెర

(సశేషం.)

స్వీకారం

లెనిన్ గురించి

ఆత్మబంధువుల స్మృతులు

అనువాదం: శ్రీ గిడుతూరి సూర్యం

* * *

తిమూర్, అతని దశమూ

రచయిత: అర్కాడిగైదార్

* * *

ఊహాజీవులు

రచయిత: ఎన్. లోనెవ్

* * *

ఏడు రంగుల పువ్వు

రచన: వలెంతీన్‌కతాయెవ్

* * *

మాయగుర్రం - మేటిగుర్రం

రచన: ఎం. బులాటొవ్

పై పుస్తకాలకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ 4.

"శ్రీ కళ్యాణ గుణావహం...."



— మారేమండ శ్రీనివాసరావు

ఫోన్ : 1259 PP

సరస్వతి ఇన్‌డస్ట్రీస్, గోపాలరెడ్డిరోడ్ విజయవాడ - 2

ఆటోమోబైల్ క్లచ్ రీబిల్డర్సు



క్లచ్ స్ప్రింగర్లు
క్లచ్ డిస్కులు



అధునిక యంత్రములతో కండిషనింగ్ చేయబడినవి.

అన్నిరకముల క్లచ్ ఫేసింగులు లభించును.



మోడల్ పి.యల్.277
300 కేజి
పోర్టబుల్
ప్లాటుఫారమ్
స్కేలు (సైజు)
విడి తూకములతో

కూడ దొరకును

- 300 కెజి మరియు 500 కెజి లోహపు తూనిక పరికరములు
- 5 కెజి మరియు 10 కెజి కౌంటర్ స్కేల్సు

ముఖ్య గమనింపు

1. పూర్తి ఎనామిల్ తయారి
2. డబుల్ బీమ్ లీవరు
3. సెల్ఫు ఎలైన్‌మెంటు బేరింగు మరియు పరస్పర మార్పిడి కనువగు-ఉక్కు ఇరుసు

(విదేశీ మిశ్రమలోహము)

డిస్ట్రిబ్యూటర్సు (ఆం.ప్ర.)

ఐ.ఎ.ఇ.సి. (హైద్రాబాదు) ప్రై. లి.

గన్‌ఫౌండరి, హైద్రాబాదు
ఫోన్: 35356/7 గ్రామ్సు: పంప్సు

అనుబంధ కార్యాలయాలు: బొంబాయి, బెంగుళూరు, కలకత్తా, ఢిల్లీ మరియు మద్రాసు.

సూచన అమ్మకము తరువాత సర్వీసు
ప్రతిసం॥ స్టాంపింగు గ్యారంటి